# ఉపమన్యుడు

-డా.కళ్యాణీ సచ్చిదానందం

"ఉపమన్యు! నాయనా ఉపమన్యు! ఎక్కడున్నావు?" ఎవరో పెద్దగా ఏడు ్తున్నట్లు వినిపించడంతో చేస్తున్న పని వదిలి గబగబా కుటీరం బయటకు ్చింది నర్మద. బయట ఖాళీ స్థలంలో ఆడుకుంటున్న పిల్లల మధ్య ఏడుస్తూ లబడి వున్న తన కొడుకును చూసి ఆదుర్దాగా దగ్గరకు వెళ్లి ఎత్తుకుంది.

"ఏమైంది నాయనా! ఎందుకేడుస్తున్నావు?" అనునయంగా అడిగింది. రేళ్ల ఉపమన్యుడు వెక్కి వెక్కి ఏడుస్తూ మోచేతికి తగిలిన గాయం ూపాడు తల్లికి. మట్టితో గీసుకుపోయి రక్తం కారుతుండడం చూసి విలవి లాడింది తల్లి మనస్సు.

"ఎన్నిసార్లు చెప్పినా వినరుకదా. చిన్నవాడిని గాయపరిచి ఏడిపిస్తూనే ంటారు. సునందు! ఎందుకయ్యా మావాడు ఆడుకుందామని ఆశగా వస్తే అట్లా డేసి ఏడిపిస్తారు?" అక్కడ చేరిన పిల్లలను మందలింపుగా చూస్తూ అడిగింది.

"మేమేం చేస్తాం అత్తా! మా జట్టుకు రావ ంటే వినడు. మాతోపాటు పరుగెత్తి బంతాట డతాడుట. ఊదితే ఎగిరిపోయేలా పుల్లలాగా ంటాడు. మరి పడిపోక ఏమవుతాడు?'' వేళా ళంగా చెప్పాడు సునందుడు.

"మా అమ్మ నాకు రోజూ కమ్మని గుమ్మ ాలు తాగిస్తుంది. ఆవు పాలు తాగితే ఆరోగ్య ుట. మా ఇంట్లో ఎన్ని ఆవులున్నాయో! అత్తా! ు దగ్గర ఒక్క ఆవూ లేదేమిటి? ఉపమన్యుకు ాలు తాగించవా?'' బొద్దుగా, బలంగా వున్న ్కవీధిలోని ధనికుల కుర్రాడు అమాయకం ునే అడిగినా ఆపుకోలేని ఉక్రోషంతో వాళ్లవైపు ాపంగా చూసింది నర్మద.

"ఆపండి మీ వాగుడు. మీ ఇండ్లవైపు వెళ్లి డుకోండి. ఇంకోసారి ఇటు వచ్చారా కాళ్లు విర ుడతాను'' అంటూ అరిచింది.

"వస్తాం! రేపు మళ్లీ వస్తాం. ఇది మా ఆట లం. మీ ఇల్లు కాదు. ఉపమన్యు! పాలు తాగు. లం తెచ్చుకో'' ఇంకా పెద్దగా అరిచి పారిపో ూరు ఆ కొంటె పిల్లలు.

ఏడవడం ఆపి వాళ్లు వెళ్లిన వైపే చూస్తూ అమ్మా!నాకు పాలు కావాలి. ఇవ్వవూ'' అంటూ ారం చేయసాగాడు ఉపమన్యుడు.

"ఇస్తాను పద. ముందు చేతికి మందు వేయాలి. రక్తం ఎలా కారుతున్నదో'' అంటూ లోపలకి తెచ్చింది.

గూట్లో వున్న ఆకు పసరు తీసి రాసి తన చీర కొంగు నుండి బట్ట చింపి కట్టు కట్టింది.

"అమ్మా పాలు'' అంటూ ఏడుపు మొదలు పెట్టబోతుంటే-

"నాన్నగారు తెస్తారు తాగుదువుగానీ. నా బంగారు తండ్రివిగదూ'' అంటూ సముదాయిం చబోయింది.

అప్పుడే లోపలకు వస్తూ ఆమె మాటలు విని "ఏమిటి కావాలిట నర్మదా! ఎందుకేడుస్తున్నాడు బాబు?'' అడుగుతూ చేతిలోని చిన్న మూటను పక్కగా ఉంచాడు ఆమె భర్త వ్యాసపాదుడు.

"ఏముందీ! మీ గారాల పట్టికి ఆవుపాలు కావాలిట. కొని తీసుకురండి'' ఈసడింపుగా అంటూ అతని చేతికి పిల్లాడిని అందించి మూట విప్పి చూసింది నర్మద. రెండు గుప్పెళ్ల బియ్యపు పిండి వుంది అందులో.

'ఇదన్నమాట ఇవాళ ఈయనకు దొరికిన భిక్ష' అనుకుంటూ దీర్ఘంగా నిట్టూర్చింది.

"నాన్నా! పాలు కావాలి... ఊ...ఊ..'' అడు గుతూ గుక్కపట్టి ఏడుస్తున్న పిల్లాడిని భుజం మీద వేసుకుని మౌనంగా పచార్లు చేస్తూ ఉండి పోయాడు వ్యాసపాదుడు తన నిస్సహాయ స్థితికి లోలోన బాధపడుతూ.

'ఆ పిల్లలు వీడికి పాల పిచ్చి బాగా ఎక్కిం చారు. ఇప్పుడేం చేయాలి? వాడి ఏడ్పు మాన్పించడం ఎట్లా?' అనుకున్న నర్మద ఏదో ఆలోచన రావడంతో గబగబా లేచింది. కుండలో నుండి నీరు గిన్నెలోకి తీసుకుని భర్త తెచ్చిన పిండి కొంత అందులో వేసి పలుచని ద్రవంగా తయారు చేసింది.

"నాన్నగారు పాలు తెస్తారని చెప్పానుకదా. ఇదిగో పాలు. రా తాగుదువుగానీ. నా బంగారు తండ్రివి కదూ'' అంటూ భర్త చేతుల్లోంచి తన ఒడిలోకి తీసుకుని గిన్నె నోటికందించింది. ఏడ్చి ఏడ్చి అలసిపోయి ఆకలితో నకనకలాడుతున్న ఉపమన్యు ఆనందంగా గటగట తాగేసాడు పిండి కలిపిన ఆ నీటిని. తానూ పాలు తాగానన్న తృప్తితో తల్లి ఒడిలో పడుకుని నిద్రలోకి జారిపో యాడు. అతని తల నిమురుతున్న నర్మద కళ్లలో కన్నీళ్లు పొంగుకొచ్చాయి. చివరకు అబద్ధం చెప్పి పిల్లాడిని మరిపించవలసి వచ్చింది. పాపం! ఆ నీళ్లే పాలనుకుని తాగేసాడు. లేకలేక కలిగిన ఒక్కగానొక్క నలుసు. ఆవు పాలే మిటి చివరకు తల్లి పాలకు కూడా నోచుకోలేదు. అనారోగ్యంవల్ల తనకు పాలిండ్లే చేపలేదు. ఎంతటి దౌర్భాగ్యపు జన్మ తనది బాధగా మూలి గింది హృదయం.

వాళ్లవైపు చూస్తున్న వ్యాసపాదుని గుండె కలుక్కుమన్నది. 'ఏ జన్మలో చేసిన పాపమో! సద్బ్రాహ్మణ వంశంలో పుట్టి వేదాధ్యయనం చేసినా భార్యాబిడ్డలకు కడుపునిండా భోజనం పెట్టే అదృష్టానికి నోచుకోలేదు. పౌరోహిత్యానికి అవకాశం కలసిరావడంలేదు. చివరకి భిక్ష సరిగ్గా లభించదు. ఏం చేయాలి? పిల్లాడికి ఒక గిన్నెడు పాలు కూడా కొని ఇవ్వలేని పరిస్థితి. ఈ దారి ద్ర్యపు బాధ తీరేదెప్పుడు?' అనుకున్నాడు. ఆ భార్యాభర్తల ఆవేదన అర్థం చేసుకున్నట్లు తన ఒడిలోకి తీసుకుంది నిద్రాదేవి. మగతగా కన్ను మూసారిద్దరూ!

★★★


"నిన్న చెప్పడం మరిచేపోయాను. మీ అన్నయ్య మనిషితో కబురు పంపాడు. వాళ్లింట్లో శుభకార్యంట. మనల్ని రమ్మని చెప్పి పంపాడు. వింటున్నావా?'' దూరంగా వున్న చెరువు నుండి నీళ్లు కుండతో నింపుకుని గుడిసెలోకి వస్తున్న నర్మద ముఖం ఆనందంగా వికసించింది భర్త చెప్పిన వార్త విని. కుండ పక్కన పెట్టి భుజాన

జోలెతో బయలుదేరుతున్న భర్త దగ్గరకు వచ్చింది ఆత్రంగా.

"అన్నయ్య కబురు పంపాడా? పాపం! మన మీద అభిమానంతో రమ్మని పిలుస్తుంటే వెళ్లక పోతే బాగుండదు? ఎప్పుడు బయలుదేరుదాం?" అడిగింది ఉత్సాహంగా.

"ఆయనకేం బాగా కలిగినవాడు. ఇంట్లో ఏ పండుగైనా ఎంతో ఆర్భాటంగా అందరినీ పిలుస్తాడు రమ్మని. మన పరిస్థితి వాళ్లకు పూర్తిగా భిన్నమైనది. చేతిలో దమ్మిడీ కాసు లేకుండా వెళ్లడం నాకు ఇష్టంలేదు" అన్నాడు వ్యాసపాదుడు గతంలో ఒకసారి వాళ్లింటికి వెళ్లగా జరిగిన చేదు అనుభవం గుర్తుకు తెచ్చుకుంటూ.

"పోనీలెండి. మీరు రావద్దు. నేను, ఉపమన్యు వెళ్లి వస్తాం. మీలాగా పంతాలకు, అభిమానాలకు పోవాల్సిన అవసరం నాకు లేదు. ఈ వంకనైనా ఇక్కడి ఆకతాయి కుర్రాళ్ల బెడద తప్పుతుంది నాలుగురోజులపాటు" అన్న నర్మద మాటలకు



మౌనంగా తల వూపి వెళ్లిపోయాడు వ్యాసపాదుడు. నిద్రపోతున్న పిల్లాడిని భుజాన వేసుకుని కాలి నడకన ప్రక్క గ్రామంలో ఉన్న అన్నగారింటికి బయలుదేరి వెళ్లింది నర్మద.

★★★

వెళ్లేటప్పుడు ఎంత ఉత్సాహంగా, ఆనందంగా వెళ్లిందో అంతకు రెట్టింపు విచారంతో, అవమానభారంతో, కృంగిన హృదయంతో రెండురోజుల తరువాత తిరిగి ఇంటి ముఖం పట్టింది నర్మద కొడుకును వెంటబెట్టుకుని.

'ఆయన మాట వినకుండా వెళ్లడం పొరపాటే. అక్కడ తనను పట్టించుకున్న వాళ్లేలేరు. అన్నయ్యఒక్కసారి ఆప్యాయంగా పలకరించినా

తరువాత పనుల హడావుడిలోనేమో తనకు కనిపించనేలేదు. తన బీద వాలకం చూసి వదినలు పనులు పురమాయించారేతప్ప మర్యాదలేమీ చేయలేదు. కూతురి పెళ్లి నిశ్చితార్థానికి అంత ఆడంబరం ఎందుకో? తాము కలిగిన వాళ్లని అందరికీ చాటుకోవాలనేమో! పోనీ ఉన్నవాళ్లు ఎలా గైనా ఖర్చు పెట్టుకోవచ్చు. అలాగని తన లేనితనానికి నవ్వుకోవడం దేనికి?

"ఏమిటిలా బోసి మెడతో, వట్టి చేతులతో వచ్చావు? నీ పిల్లాడేమిటి అంత బలహీనంగా వేలాడిపోతున్నాడు? రెండుపూటలా తిండయినా పెట్ట లేదేమిటి మీ ఆయన? బాగానే వుంది వరస'' అంటూ వదిన తీసిన దీర్ఘాలు గుండెల్లో ఈటెల్లా గుచ్చుకున్నాయి.

పోనీ చిన్నవాడని తన బిడ్డనయినా ఆప్యాయంగా చూసారా అంటే అదీ లేదు. పెరట్లో ఎన్నో ఆవులు కట్టివేసి ఉన్నాయి. వాటి పాలు పితికి, కాచి పిల్లలకు ఇచ్చుకుంటున్న వాళ్లు, ఆశగా తనకూ కావాలని మారం చేసిన తన బిడ్డను పట్టించుకునేలేదు. ఇక్కడయినా వాడికి రెండు రోజులు కడుపు నిండా పాలు, ఆహారం లభిస్తాయని కొండంత ఆశతో వస్తే తనకు మిగి లింది సూటిపోటి మాటలతో తూట్లుపడ్డ మనస్సు, అలసిపోయిన శరీరం. ఎంతటి దయనీయమైన స్థితి తమది. ఇంతకన్నా చావు నయం.

జరిగిపోయిన విషయాలు తలచుకుంటూ తనను తానే నిందించు కుంటూ బాట వెంట నడుస్తున్నది నర్మద కొడుకు చేయి పట్టుకుని.

"హర హర మహాదేవ! శంభో శంకర!" ఆ త్రోవలోనే ఒక చెట్టు నీడన కూర్చుని గొంతెత్తి పాడుకుంటున్న జంగమదేవర వైపు కుతూహలంగా చూసాడు ఉపమన్యుడు.

తల్లి చేయి విడిపించుకుని ఆయన దగ్గరకు పరుగున వెళ్లి "తాతా! నీ దగ్గర ఆవుపాలు ఉన్నాయా? ఉంటే నాకివ్వవూ'' అని అడిగాడు అమాయ కంగా.

"పాలు కావాలా? నా దగ్గర లేవుగానీ శివుడిని అడుగు. తప్పకుండా ఇస్తాడు'' అన్నాడు చిన్నగా నవ్వుతూ జంగమదేవర.

"శివుడా? ఎక్కడున్నాడు?'' ఆత్రంగా చుట్టూ చూసాడు ఉపమన్యు.

"ఎక్కడని చెప్పను. మనకు కనబడకుండా దాగుడుమూతలాడుతుం టాడు ఒక్కచోట నిలవకుండా! మెడలో పాములు, తలమీద చందమామ, చేతిలో పెద్ద కర్ర... అది ఆ దేవుడు శివుడి గుర్తు. ఆయన దగ్గర బోలెడు ఆవులుంటాయి. గట్టిగా పిలువు. వచ్చి నీవడిగింది ఇస్తాడు''

పెద్దగా నవ్వుతున్న ఆయనవైపు నిష్ఠూరంగా చూసింది అలుపు తీర్చు కోవడానికి వాళ్ల దగ్గరే ఆగి వింటున్న నర్మద.

"చిన్నపిల్లాడని జాలి లేకుండా నువ్వు కూడా ఆట పట్టిస్తున్నావా జంగ మయ్యా'' అని కొడుకుని విసురుగా ఎత్తుకుని గబగబా ముందుకు నడిచి పోయింది.

"ఆట పట్టించినా, ఆడుతున్నా అంతా ఆ శివేచ్ఛే తల్లీ'' వెనుక నుండి అతనన్న మాటలు ఆమెకు వినిపించలేదు.

★★★

ఇంటికి వెళ్లాక ఉసూరుమంటూ మూలగా వున్న కుండలో నుండి నీళ్లు తీసుకుని గటగటా తాగి "ఇందు! నీళ్లు తాగు'' అంటూ ఇవ్వబోయింది కొడు కును.

"ఊహూ... నాకు పాలే కావాలి. అమ్మా పాలు...'' అంటూ ఏడుపు లంకించుకున్నాడు.

"నోరుముయ్యి! ఊరికే పాలంటూ ఏడవడం నేర్చుకున్నావు? నా దగ్గర లేవు. వెళ్లు. ఆ తాత చెప్పినట్లు శివుడినడిగి తెచ్చుకో. నన్ను విసిగించకు'' అలసటతో ప్రాణం విసిగిపోయి గట్టిగా కసిరింది నర్మద. చాప వాల్చుకుని పడుకుని కళ్లు మూసుకుంది. అలసిన ఆమె శరీరం గాఢ నిద్రలోకి జారిపో యింది. ఏడుపు ఆపి బయటకు వచ్చాడు ఉపమన్యు.

"దేవుడా! శివయ్యా! ఎక్కడున్నావు? నా దగ్గరకు రావూ? నాకు కనబ డవూ?'' అని పెద్దగా అరుస్తూ ముందుకు పరుగెత్తాడు.

ఊరికి దూరంగా వున్న ఆ గుడిసె చుట్టుప్రక్కలంతా ఖాళీగా, నిర్మాను ష్యంగా ఉంది. సంధ్య చీకట్లు అలుముకుంటున్నాయి. అది ప్రదోష సమయం కావడంతో దూరాన శివాలయంలో మ్రోగుతున్న జేగంటల ధ్వని లీలగా వినవస్తున్నది పరుగెత్తుతున్న ఉపమన్యుడి చెవులకు.

అప్పుడొక అద్భుత ఘటన జరిగింది. ఆ ప్రదోష సమయంలో సతీ సమే తంగా భూలోక సంచారం కావిస్తున్నాడు పరమశివుడు ఆకాశ మార్గాన సాగుతూ. ఉపమన్యుడు బయటకు వచ్చి పిలుస్తున్న పిలుపు ఆదిదంప తుల చెవిన పడడం, ఆ బాలునివైపు స్వామి దృష్టి సారించడం నిజంగా

## ఫ్రిడ్జ్‌లో 2 రోజులు

చైనాలో చెంగ్డూ నగరంలో గాన్ షుగున్ అనే అతనికి అతని చుట్టం కాళ్ళు కట్టేసిన కోడిపిల్లని సంచిలో పెట్టి ఇస్తే దాన్ని తను ఫ్రిజ్‌లో పెట్టా డట. రెండ్రోజుల తర్వాత దాన్ని తీసి చూస్తే అది కిచకిచలాడుతుంటే షాక య్యాడట! తన చుట్టమిచ్చినది చనిపోయిన కోడిపిల్ల అనుకుని అలా చేసా డట. తర్వాత దాన్ని జంతు డాక్టరుకి చూపిస్తే ఆరోగ్యంగా ఉందిట. రెండ్రో జులు ఫ్రిజ్‌లో ఉన్నా ఎలాబ్రతికిందో ఊహకందక ఆశ్చర్యపోవటమే!


## పెంపుడు కొండ చిలువ

ఒకహామా నగరంలో జంతువుల్ని పెంచే బాబ్ క్లార్క్ చిన్న కొండ చిలువని చేరదీసి అది 24 అడుగులు పొడవయ్యేదాకా పెంచి రెండేళ్ళ నాడు కొలంబసు జ్యూకి 35వేల డాలర్లకి అమ్మేసాడట. అది జ్యూకి వచ్చాక సందర్శకుల సంఖ్య 30 వేలు పెరిగిందిట!

## ఆడంబరం తెచ్చిన ముప్పు

చైనాలో లుఫెంగ్ నగరంలో డైరక్టర్ ఆఫ్ హైవే బ్యూరోగా పనిచేస్తున్న క్సాఫింగ్వా తన తల్లి చనిపోతే బాగా ఖర్చుపెట్టి కర్మకాండలన్నీ చాలా ఆడంబరంగా జరిపించాడట. సామాన్య ప్రజలకి మార్గదర్శిగా ఉంటూ పొదుపు పాటించవల్సిన ప్రభుత్వాధికారి దుబారా చేసాడని అతన్ని ఉద్యో గంలోంచి తీసేసారుట!

-విమలారామం



అతని మహద్భాగ్యమేననడంలో ఆశ్చర్యమేముంది? కరుణాసముద్రుడు, భక్త సులభుడు ఆ పరమశివుడు. తనపై సంపూర్ణమైన విశ్వాసంతో ఒక్కసారి ఎలుగెత్తి పిలిస్తే చాలు ప్రసన్నుడవుతాడు. అందునా ఆకలిగొన్న పసి బాలుడు ఆర్తిగా పిలుస్తుంటే నిలువగలడా? అందుకే పార్వతీదేవి ఆశ్చర్యంగా చూస్తుండగా వృద్ధుని వేషంలో సాక్షాత్కరించాడు ఉపమన్యు ముందర.

"ఎవరిని నాయనా పిలుస్తున్నావు? ఏం కావాలి నీకు? నేనిస్తాను చెప్పు" అన్నాడు చిరునవ్వుతో దగ్గరకు పిలుస్తూ.

ఆయన వైపు ఓసారి పరిశీలనగా చూసి "దేవుడిని తాతా! నేను పిలిస్తే వస్తాడని చెప్పారు మా అమ్మా, అడవిలో కనిపించిన తాతయ్య. అందుకే పిలుస్తున్నాను. దేవుడి పేరు శివుడట. పాములు మెడలో, తలమీద చందమామ, చేతిలో పెద్ద కర్ర. ఎంతో మంచివాడుట. ఆయనకోసమే చూస్తున్నాను. నా పిలుపు వినిపించిందో లేదో! ఎప్పుడు వస్తాడో? శివయ్యా రావూ! ఎక్కడున్నావు?" అంటూ మరోసారి గట్టిగా కేకవేసాడు ఉపమన్యు.

"అసాధ్యుడివే బాలకా! నీ ముద్దు మాటలతో నన్ను ముగ్ధుడిని చేసావు" అంటూ ఉపమన్యుడు వూహించుకుంటున్న రీతిగా తన నిజ రూపంతో కనిపించాడు పరమశివుడు.

ఎంతో కఠిన తపస్సు ఫలంగా లభించే స్వామి దర్శనం బాలుడైన ఉపమన్యుకు లభించింది అతని అచంచలమైన విశ్వాసానికి ఫలంగా. పరమశివుడి అనుగ్రహంతో బాలుడిలో జ్ఞాననేత్రం వికసించింది.

"పరమేశ్వరా! నాపై కరుణ చూపి కనిపించిన నీకు ప్రణామాలు" అంటూ నమస్కరించాడు భక్తిభరిత హృదయంతో.

"వత్సా! కమ్మని గోవుపాలు త్రాగాలన్నదే కదా నీ కోరిక. నీ కోసం గోవునే కాదు పాలతో నిండి వుండే కొలనునే ప్రసాదిస్తున్నాను చూడు" అన్నాడు పరమశివుడు ప్రసన్నంగా చూస్తూ.

ఉపమన్యుడు ఆశ్చర్యంతో చూస్తుండగా తెల్లని పాలతో నిండిన కొలను ప్రక్కన కామధేనువును పోలిన గోవు సవత్సంగా ప్రత్యక్షమైనాయి.

వాటివైపు తృప్తిగా చూసి "కృతజ్ఞుడిని స్వామీ! కానీ మీ దివ్య దర్శనంతో ఆకలిదప్పులు నశించిన నాకు ఈ గోక్షీరాలతో పనేమున్నది? నాకు నిరంతరమైన మీ సేవా భాగ్యాన్ని ప్రసాదించండి" అని వేడుకున్నాడు ఉపమన్యుడు.

"అవశ్యం. నీ కోరిక ప్రకారం ఇక్కడ లింగ రూపంలో వెలిసే నా మూర్తిని ఆరాధించి, ఈ క్షీరం (పాలు) నుండి జ్ఞానామృతాన్ని పొంది పావన చరితుడివై అంతంలో నా సన్నిధి చేరగలవు" అంటూ వరం ప్రసాదించి అంతర్ధానమైనాడు పరమేశ్వరుడు.

దివ్య ప్రభలు వెదజల్లుతూ ఆవిర్భవించింది కొలను ప్రక్కన శివలింగం.

ఉపమన్యుడిని వెతుకుతూ వచ్చిన అతని తల్లిదండ్రులు ఆ మహాద్భుతాన్ని చూసి ఆశ్చర్యానందాలు పొందారు. పూర్వజన్మలలో చేసిన పాపఫలంగా వారనుభవిస్తున్న కష్టాలు, దారిద్ర్యం ఆనాటితో పరిహరింపబడ్డాయి.

"పరమేశ్వరా పాహి! పాహి! అరిషడ్వర్గాలకు దాసులమై సంసార చక్రంలో పడి అజ్ఞానాంధకారంలో జీవితాలు సాగిస్తున్న మమ్మల్ని దయతో క్షమించి నీ దరి చేర్చుకో తండ్రీ" అంటూ శివలింగం ముందు మోకరిల్లారు. తమ శేష జీవితాన్ని శివారాధనలో ధన్యం చేసుకున్నారు.

పాల కొలనులోని పాలతో శివలింగాన్ని తనివితీరా అభిషేకిస్తూ శివ భక్తాగ్రేసరుడై ఎన్నో రచనలు చేసి ముక్తుడైనాడు ఉపమన్యుడు.

పరమశివుడు ఉపమన్యుకు అనుగ్రహించిన పాల చెరువు, అక్కడ వెలసిన శివలింగం తరువాతి కాలంలో 'క్షీరారామ'మనే ప్రసిద్ధ శైవక్షేత్రంగా విలసిల్లాయి. ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలో వెలసివున్న పంచారామాలలో (అమరారామం-అమరావతి, దక్షారామం, కుమారరామం, సోమారామం, క్షీరారామం) అత్యంత పవిత్రము, మహిమాన్వితమూ అయినదిగా పేర్కొనబడినది క్షీరారామం.

మహాశివరాత్రినాడు ఇక్కడ వెలసిన స్వయంభువైన శివలింగాన్ని దర్శించి అభిషేకార్చనలతో పూజించి ధన్యులవుతారు భక్త జనావళి. శివ పురాణంలో వివరించబడిన ఉపమన్యుని చరిత మననం చేసుకుని క్షీరారామంలోని శివలింగాన్ని దర్శించి, పూజించడంవల్ల పాడిపంటలు, ఆయురారోగ్యాలు అనుగ్రహిస్తాడు కరుణాసింధువైన పరమశివుడు. తనపై ప్రగాఢమైన విశ్వాసం, నిర్మలమైన హృదయం... ఈ రెండూ చాలు తనను ప్రసన్నుడిని చేసుకోవడానికి అంటూ బాలుడైన ఉపమన్యుని ద్వారా తెలియజేసిన ఆ పరమేశ్వరునికి శతకోటి ప్రణామాలు!

★



## బిజీ బిజీగా శ్రీదేవి

ఒకప్పటి బాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్ శ్రీదేవి తిరిగి తెరపైకి రావడానికి సన్నాహాలు మొదలెట్టిందనేది బాలీవుడ్ న్యూస్. ఇటీవల విడుదలయిన 'హల్లాబోల్'లో అతిథి తారగా కనిపించడంలోని ఆంతర్యం ఇదేనని అంటున్నారు సినీజనాలు. గతంలో ప్రేక్షకుల్ని తన అందచందాలతో ఉర్రూతలూగించిన శ్రీదేవి దాదాపు పదేళ్ల గ్యాప్ తర్వాత సినిమాల్లో తిరిగి ఆరంగేట్రం చేయడానికి రెడీ అవుతోందిట. అందులో భాగంగానే తన గ్లామర్‌ని మెరుగులు దిద్దుకుంటోందిట. రకరకాల గ్లామర్ ట్రీట్‌మెంట్లు తీసుకోవడంలో ప్రస్తుతం బిజీగా వుందిట.

